


# మనసు విరిగెనేని

పెండకోట ఉషాతారక

అది పెద్ద బంగళా, దానిచుట్టూ అందమైన పూలతోట పెద్ద ఎత్తయిన ప్రహరీగోడతో ఆ బంగళా అందరినీ ఆకర్షిస్తోంది. చల్లని సాయంత్రం వేళ ఆ ఇంటిలోని వారందరూ స్వేచ్ఛగా మొక్కలమధ్య కిలకిల నవ్వులతో తిరుగాడుతూ కులాసా కబుర్లతో కాలం గడుపుతుంటారు.

ఆ ఇంటికోడలు మాధురి మాత్రం వారందరికీ రుచిగా భోజనం తయారు చేయడంకోసం ఒక్కతే వంటగదిలో హడావుడి పడుతూ ఉంటుంది. పెళ్ళికాకముందు ఎంతో అందంగా చలాకీగా చిలిపిగా ఉండే మాధురి అత్తగారింటికి రావడంతోటే నెమ్మదిగా ముభావంగా మామూలు గృహిణిగా మారిపోయింది.

మాధురి రాకపూర్వం ఆ ఇంట్లో వంటమనిషి ఎప్పుడూ ఉండేది. కాని కోడలు వచ్చిన తరవాత కూడా వంట మనిషి ఎందుకు అనిపించి మానిపించేశారు. మాధురిని ఈ విషయం ఏమీ బాధించలేదు. ఆమె పుట్టింట్లో కూడా ఆమె తల్లి తీరని అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంవల్ల మొదటి నుంచీ ఆమెకు ఇంటిపని, వంటపనీ అలవాటే. తల్లీ, తండ్రీ, తమ్ముడూ చెల్లీమాత్రం ఉండే ఆ ఇంట్లో ఆమెకు పనిఎక్కువ అనిపించేది కాదు. కాని అత్తవారింట్లో ఎక్కువ మంది ఉండడంతో అందులోనూ పెద్దఇల్లు కావడంతో ఉదయం లేచింది మొదలు రాత్రి పదకొండు గంటల రాత్రివరకూ విరామంలేకుండా పనిచెయ్యవలసి వస్తోంది.

ఎవరేక్షణంలో ఏ పనిచెప్పినా చటుక్కున చెయ్యడానికి పూనుకుంటుంది. మాధురి వారికోసం అంతకష్టపడినా వారికి ఆమెపై యిసుమంతైనా సానుభూతి కనిపించదు. మాధురి మొదటి నుంచీ శాంతస్వభావురాలు కావడం మూలాన ఎవరేమన్నా తన తప్పులేకున్నా కిమ్మనకుండా

ఉండిపోతుంది.

స్నేహితుల మధ్య గొప్పగా "నేను కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసుకుంటాను చూసుకోండర్రా" అని ఫ్రెండ్స్ దగ్గర చేసిన శపథానికి కేవలం పేరుకోసం మాధురిని పెళ్ళి చేసుకున్నాడు ప్రకాష్. పేదతనంలో ఉన్నా కట్నం ఇవ్వనందుకు పెళ్ళి లాంఛనాల కింద చాలాఖర్చుపెట్టి కూతుర్ని కాపురానికి పంపించాడు మాధురి తండ్రి.

"కట్నం తీసుకోని భర్త లభించాడే. నిజంగా అదృష్టవంతురాలివి" అని ఫ్రెండ్స్ ఆనాడు అనందిస్తే ఎంతో పొంగిపోయింది. భర్త సంస్కారానికి మురిసిపోయింది మాధురి. కాని పెళ్ళయిన మరుక్షణం ఆ విషయమే దెప్పుతారని ఇంటికి వచ్చిన ప్రతివారి దగ్గర డప్పువాయించుకుని వారి మెప్పుమాటలకోసం పదేపదే చెప్పితనని చిన్నబుచ్చుతారని ఆనాడు తెలియదు.

మాధురి మొదట్లో సంతోషించినా తర్వాతర్వాత ఏకంగా అదేపాట అందరిదగ్గరా పాడుతుంటే విసుగు పుట్టి అవమానంగా అనిపించసాగింది. ఇంతకలిమిలో ఉన్నా వీరికీ చిన్న బుద్ధి ఎలావచ్చింది అనుకునేది. మామగారు మాత్రం కోడలిని ఆదరంగా చూసి ఆమె బాగోగులు కనుక్కునేవారు. కాని అతను ఇంట్లో ఉండేది చాలాతక్కువ. అతనున్నకాసేపూ అతని ఊరడింపు మాటలవల్ల తండ్రి సాన్నిధ్యంలో ఉన్నట్టు ఫీలయ్యేది.

ప్రకాష్‌కి తల్లిమాటవేదవాక్కు. తల్లి, చెల్లెళ్ళు, తమ్ముళ్ళు ఎక్కడ తనని భార్యావిధేయుడుగా భావిస్తారోనని తన ఆధిక్యత నిలుపుకోవడం కోసం వారిముందే మాధురి మీద విసుక్కోవడం, కసరడం ఆమెఏమైన చెప్పబోతే "ఆ నీమొహం. ఏడిశావ్, నోర్ముయ్" లాంటి పదాలలో ఎప్పుడూ చిన్నబుచ్చడం చేసేవారు ఆమె విచారంగా తలదించుకుని మౌనంగా ఉండిపోతే "ఏడుపు ముహం, జిడ్డు మొహం" అని చీదరించుకునేవారు.

భర్త అలుసుని ఆధారం చేసుకుని ఇంట్లో తక్కిన చిన్నాపెద్దా అందరూ అదే ధోరణిని ప్రదర్శించి వినోదించడం మొదలుపెట్టారు. రాత్రి



ప్రసాద్, హరీష్‌ని సందిగ్ధంగా అడిగాడు. మన ప్రక్క సీటాయన విషయం పూర్తిగా చెప్పకుండా తర్వాత చెబుతానంటాడేమిటి?

ఆయన సీరియల్ నవలా రచయితలే.

పూట మాధురి అవసరం వచ్చినప్పుడు తప్పితే, మరెప్పుడూ ప్రేమగా పలకరించేవాడు కాదు ప్రకాష్, దానికే మాధురి భార్యగా ఎంతో ఉబ్బితబ్బిబ్బై పోతుందని అనుకునేవాడు. అసలు తను పెళ్ళి చేసుకోకపోతే మాధురి ఎప్పటికీ బ్రహ్మచారిణిగా ఉండిపోవలసి వచ్చేదని తన ఔదార్యం వల్లనే గృహిణిగా మారగలిగిందని భావించేవాడు. మాధురి మనసులో ఎన్ని అసంతృప్తులున్నా నిర్లిప్తంగా సహించడం అలవాటు చేసుకుంది.

రెండేళ్ళు గడిచాయి. మాధురి అణిగిమణిగి ఉంటున్న కొద్దీ బాగా విసిగిస్తున్నారు. రాను రాను పనులభారం ఎక్కువై క్షణం తీరికలేకుండా పోయింది. అందరూ ఆమె మీద ప్రతిపనిలోనూ పూర్తిగా ఆధారపడిపోయా. ఇక్కడి పూచిక పుల్ల అక్కడ పెట్టలేని బద్ధకస్తులుగా తయారయ్యారు.

మాధురి వంటచేసేసరికి మధ్యాహ్నం పన్నెండు గంటలయింది. ఆమె స్నానం చేసివచ్చేసరికి ఎవరి గదుల్లో వాళ్ళు చదువుకుంటూ కనిపించారు. ఎగ్జామ్స్‌ముందు ప్రిపరేషన్స్‌కి హాలీడేస్ లాగున్నాయి. అందరూ ఇంటిదగ్గరే ఉన్నారు అనుకుంది. ఆమెకి ఎవ్వరూ ఏ విషయమూ చెప్పరు. ఆమె కూడా వాళ్ళ బెడ్ రూములోకి వెళ్ళిసగం సగం చదివి వదిలేసిన శరత్ నవల చదువుకోసాగింది. రోజుకో గంటయినా మంచిపుస్తకం తిరగేస్తేగాని మాధురికి మనశ్శాంతి ఉండదు. ఆ ఇంట్లో పుస్తకాలకి లోటు లేదు. అవే ఆమెకి ఆత్మీయతని పంచే స్నేహితులయ్యాయి. ఈ రోజు ఆమెకి పుస్తకం మీద మనసునిలవడంలేదు. మనసు పరిపరివిధాల పోసాగింది.

నిజానికి పెద్దకోడలిగా ఆఇంటికి యజమానురాలు లాంటిది కాని ఏ విధంగా చూడబడుతున్నది. తనకన్నా పనిమనిషి మేలు. పనిచేసే డబ్బు తీసుకుని మాటపడకుండా బ్రతుకుతుంది. ఇలాంటి ఆడపడుచుల్ని తానెప్పుడూ ఎక్కడా చూడలేదు. ఆడపిల్లలై పుట్టినందుకైనా ఒక్కపనిలో వేలుపెట్టరు. ఇంటిపనుల్లో సహాయం చెయ్యకపోయినా ఫరవాలేదు. కనీసం వారి పనులు చేసుకుంటున్నా సంతోషించేది. తిన్నకంచమైన కడక్కుండా మగరాయళ్ళలాగా లేచిపోతారు. ఎలాగోలాగా కిందామీదాపడి పనులు చేసుకుపోతుంటే వంకలు పెట్టడం. పని పురమాయింపులు, అజమాయిషీలు, ఈ మధ్యనే ఒళ్ళు మండడం మొదలైంది.

మాధురికి పొద్దున్న జరిగిన సంఘటన గుర్తుకొచ్చింది. ఉదయం ఏడు గంటలలో వంటింట్లో దోసెలు పోస్తున్నది. ఇంతలో ఆమె చిన్న ఆడపడుచు సరోజ హడావుడిగా వచ్చి, వదినా నా బట్టలు కొంచెం ఇస్త్రీ చేసిపెట్టాలి. ఓ ఫ్రెండింటికి వెళ్ళాలి. నాదింకా స్నానమైనా కాలేదు ప్లీజ్. ఇదిగో డ్రెస్ డైనింగ్ టేబుల్‌మీద పెడుతున్నాను. అని వెళ్ళిపోబోయింది.

వెనక్కి పిలిచింది మాధురి.

"నాకిప్పుడు తీరుబడిలేదు సరోజా! ఏం చేస్తున్నానో చూస్తున్నావుగా" చెప్పింది.

ఆశ్చర్యంతో నోరు తెరిచింది సరోజ. మాధురి పెళ్ళి అయిన యిన్నేళ్ళలో ఏనాడూ అలా అనలేదు. కొంచెంసేపటికి తేరుకుని. అరిగిపోవు లెద్దూ... తొందరగా అంటూ చెప్పింది మళ్ళీ.

మాధురి చట్నీ రుబ్బుతూనే "నువ్విక్కడ కిచెన్‌లో పని చూసేటట్లయితే నాకేం అభ్యంతరంలేదు. నాకున్నవి రెండు చేతులు ఇంకొంచెం సేపట్లో టిఫిను పెట్టుమని అంతావచ్చేస్తారు. ఎవరి పనులు వాళ్ళు చేసుకోవడం మంచి అలవాటు" అంది కాస్త సీరియస్‌గా.

ప్రేమ కథలతో యువతీయువకుల్ని ఉర్రూతలూగిస్తున్న ఓ రచయితని విలేఖరి అడిగాడు. ఇంతకుముందు మీరు ఏం చేసేవారు? అని

పబ్లిక్ గార్డెన్స్‌లో పల్లీలమ్మేవాడ్ని.



"చెయ్యనని చెప్పేస్తే సరిపోయేదానికి ఇన్ని నీతి బోధలెందుకు?" పెద్ద నువ్వే పని చేస్తున్నావని భధాయి చూపిస్తున్నావా?" అనేసి బట్టలు తీసుకుని రుసరుసలాడుతూ వెళ్ళిపోయింది.

ధైర్యంగా తెగించి అన్నదేగాని తరవాతి ఘోర పరిణామాలు ఊహించలేకపోయింది. మధ్యాహ్నం వరకూ సూదుల్లాంటి సూటిపోటి మాటలు. తలోమాటలో ఎటాకయ్యారు.

"బయట తిరిగే పిల్లలు. ఏదో చదువుల్లో అలిగిపోయి కాస్త బట్టలు యిస్త్రీ చేసిపెట్టమంటే అంత పొగరుగా సమాధానం చెప్తుతావా? కుక్కని సింహాసనం ఎక్కించినట్లయింది. అడుక్కుతినే మొహాన్ని కట్నం కానుకలూ లేకుండా చేసుకున్నది చాలక పనులేవీ చెప్పకుండా మహారాణిని కూర్చోబెట్టాలి కాబోలు" అత్తగారు ఆవేశంగా గొంతుచించుకుని అరిచింది.

మనసులోని బాధని దిగమింగి వస్తున్న దుఃఖాన్ని అదిమిపెట్టి ఎదురు సమాధానం చెప్పకుండా రాయిలాగా ఉండిపోయింది మాధురి. మామగారిరాకతో అత్తగారి తిట్లూ శాపనార్థాలూ ఆగిపోయాయి. ఆ దేవుడి రాకవల్ల వాన వెలిసిందని మనసులోనే మామయ్యకి మనసులో ధన్యవాదాలు చెప్పుకుని మెల్లగా తరవాత ఊరడిల్లింది.

చాకిరీ చెయ్యడానికేగాని ఏ సరదాకీ సంబరానికీ నోచుకోలేదు మాధురి. భర్తతో సహా ఇంట్లో వాళ్ళందరికీ కీయిమ్యగానే పనిచేసే మరమనిషి. తనకీ తిరగాలనీ, వాళ్ళతో షాపింగులకీ, సినిమాలకే వెళ్ళాలని ఉంటుందనీ ఆలోచించరు. వాళ్ళందరికీ లేకపోయినా భర్తకి కూడా అలాంటి ఆలోచన రానందుకు బాధపడేది. పైగా బయటినుంచి వచ్చిన వెంటనే అన్ని నిముషాల్లో అమర్చకపోతే భోలెడు చిరాకు. చిందరవందరగా గదిలో అతను విసిరేసిన వస్తువుల్ని చక్కగా సర్దితే మెచ్చుకునేది పోయి "నాలుంగీనీ యిక్కడ్నుంచి ఎవరు తియ్యమన్నారు. నీ భోడి నీట్నెస్‌తో నన్ను ఛంపేస్తున్నావ్" అంటాడు. పోనీలే అలాగే ఉంచేద్దాం అని ఉంచేస్తే గదిలోకొచ్చిన మరిదీ, ఆడపడుచులూ "ఏం చేస్తున్నావ్ పొద్దుట్నించీ. ఇల్లంతా చెత్తకుండీలాగ ఉంచావ్?" అంటారు.

ఏదో రకంగా తనని మాటలతో సతాయించి హింసించడమే వారిధ్యేయంగా అర్థం చేసుకుంది మాధురి. మాధురిలోని సహనానికి పరాకాష్ఠ స్థితివచ్చేసింది.

* * *

ఒకరోజు మధ్యాహ్నం మండుటెండులో పెరట్లోని బావి దగ్గర చెమటలు కక్కుతూ బట్టలుతుకున్నది మాధురి. లోపల హాల్లో అత్తగారు కూర్చుని రేడియో వింటోంది.

"మాధురీ కొంచెం మంచినీళ్ళిచ్చివెళ్ళు" అని కేకేసింది. ఆవిడ కూర్చున్న దగ్గర్నించి నాలుగడుగులు వేస్తే వంట గది, ఫ్రిజ్, మంచినీళ్ళకుండ అన్నీ ఉన్నాయి. మాధురి పెరట్లో బట్టలుతుకున్నదని తెలుసు.

మాధురికి వళ్ళు మండింది. పిల్లినైనా గదిలో బంధించి క్రపెత్తనం చెలాయిస్తే పులి అయి రక్కిపారిపోతుంది. మాధురికి కూడా తెగింపు వచ్చింది. మొదటిసారి నోరెత్తింది.

"మీరే తీసుకోండి. నాకిక్కడపనుంది "సౌమ్యంగానే చెప్పింది. అంతే! అత్తగారికి కోపం వచ్చింది. కాళికగా మారింది సూర్యకాంతం అయింది.

"ఏదో ముసలిదాన్ని. ఓపికలేక నీళ్ళు తెచ్చిపెట్టమంటే ఎదురు సమాధానం చెపుతావా?" అనుకుంటూ పెరట్లోకి పరిగెత్తింది.

"ఆడదానికి ఇంత దురహంకారం పనికిరాదే. కోరి కట్నం లేకుండా చేసుకున్నందుకు కొరివి పెడుతున్నావే. గతిమాలినదానా" అని తిట్లకి లంఘించింది.

మాధురి వూరుకోలేదు.

"ఏమిటే మీకు ఓపిక లేదా. హాల్లో నుంచి పెరట్లోకి నాలుగు అంగల్లో వచ్చేశారు. నోటికొచ్చినట్లు వాగుతున్నారు. మీకు ఓపిక లేదు అంటే యిక్కడ నమ్మేవాళ్ళులేరు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడకండి. మాటకి మాట తెగులు నోటికి నాచు తెగులు. నన్ను రెచ్చగొట్టకండి. నాకూ తిట్లొచ్చును" అని తిరగబడింది.

పని పూర్తి చేసుకుని తన గదిలోకి వచ్చి ఓపిక లేక మంచం మీద పడిపోయింది. ఏం జరుగుతుందోనని సాయంత్రం దాకా భయపడుతూనే వుంది.

సాయంత్రం ఇంట్లో రభస మొదలైంది. సాయంత్రం అందరూ వచ్చిన తరువాత దొంగ ఏడుపులు ఏడుస్తూ అందరికీ జరిగింది చెప్పింది ఆ అత్తగారు. చాలాసేపటికి సద్దుమణిగింది.

అందరూ రాత్రి భోజనాలు చేశారు. అందరి చేతా బ్రతిమాలించుకుని అత్తగారు భోం చేసింది. అందరిలో ఒక్కరైనా మాధురిని వడ్డించమని గాని, భోజనం చెయ్యమని గాని అడగలేదు. మొదటిసారిగా ఆ ఇంట్లో తాను ఒంటరిదానినని మాధురికి అర్థమైంది. తిండి లేదు. దానికి తోడు ఏమైందో ఒళ్ళంతా నొప్పులు జ్వరం వస్తుందని గ్రహించింది. తెలియకుండా కన్నీళ్ళు వరద లాగ ప్రవహించాయి.

వీళ్ళ కోసమేనా ఇంతకాలం ఒళ్ళు హూనం చేసి చాకిరీ చేసింది. వీళ్ళింక యీ జన్మలో మారరు. తన కష్టం గుర్తించరు. తనే ఇంక మారాలి.

* * *

మాధురికి ఎప్పటిలాగే వేకువజామున నాలుగు గంటలకి మెలకువచ్చింది. కళ్ళు తెరవబోతే భగ్గున మంటలు, తలమీద సుత్తితో కొడుతున్నట్టు బాధ. ముక్కులో నుంచి వేడిగాలులు. ఒళ్ళంతా భారంగా ఉండి లేవలేకపోయింది. జ్వరం తీవ్రంగా ఉన్నట్టు అర్థమైంది. మంచం మీద అలాగే సొమ్మసిల్లిపోయింది.



"పరీక్ష రాసేటప్పుడు నా చేతులు వణుకుతాయి. కారణం ఏమిటి డాక్టర్?" అనడిగాడు నవీన్.

కాపీ కొట్టి రాయడం మానేస్తే వణుకు అదే పోతుంది చెప్పాడు డాక్టర్.

ఫ్యాంట్ జేబులో చిల్లర ఉండాలి నువ్వుగాని తీశావా? అనడిగాడు తండ్రి.

అబ్బే లేదు నాన్నా. అందులో సిగరెట్ తప్ప ఇంకేమీ లేదు చెప్పాడు కొడుకు.



తెల్లవారింది. ఆ ఇంట్లోని అందరూ ఎప్పటి లాగా బాగా ఎండెక్కిన తరువాత ఎనిమిది గంటలు దాటిన తరువాత లేచారు. మాధురి రోజూలా వచ్చి ఒక్కొక్కర్నీ లేపి బెడ్ టీ ఇవ్వ లేదు. వంటగదిలో అలికిడి వినిపించలేదు. ఇల్లు, వాకిలి వూడ్చలేదు. నీళ్ళు పట్టిన జాడలేదు. అంతా కలియతిరిగి అత్తగారు ఉగ్రురాలైపో యింది.

"ఏదీ మహారాణి ఇంకా లేచినట్టులేదు. వెళ్ళి మేలుకొలుపు పాడండర్రా" అంది.

వేడివేడి టీ చప్పరిస్తూ కబుర్లు చెప్పుకోవచ్చు నని, ఏ క్షణంలోనైనా వదిన టీ సెర్వ్ చేస్తుందని కూర్చున్న కాలేజీ చలాకీ పిల్లలకి అమ్మ మాటలు వినిపించాయి.

ఏమైందబ్బా అనుకుంటూ అందరూ బయటి కొచ్చారు. పెళ్ళయిన తరవాత ఏనాడూ మాధురి అలా చెయ్యలేదు. ఎనిమిది గంటలైనా గొంతులో టీ చుక్క పడకపోవడంతో అందరికీ చిరాగ్గా ఉంది.


"అమ్మా! జ్వరం వచ్చినట్టుంది పడుకుని వుంది" అంది చిన్నాడపడుచు సరోజ.

పెద్దాడ పడుచు సరస్వతి గుండెలో రాయిప డింది. మాధురి రాకముందు ఆ పనీ యీ పనీ కాస్త చేసేది ఆమే. వదిన వచ్చిన దగ్గర్నుంచీ సుఖంగా ఉంది.

మాధురి అత్త సూర్యకాంతం బెంబేలెత్తి పోయింది. నిన్నంతా బాగానే వుందిగా. తిట్లు తిన్నావంట చేసి మరీ వెళ్ళి పడుకుంది. వచ్చి తింటే తింటుంది. ఆకలేస్తే తినక ఛస్తుందా అని వూరుకున్నారు. రాత్రి ఆలస్యంగా వచ్చిన అబ్బాయి కూడా లేపి తినమన్నట్టు లేదు అను కుని చూడటానికి వెళ్ళింది. ఒకరి తరువాత ఒకరు అందరూ వెళ్ళారు. తలుపు దగ్గర్నుంచే చూసి వెనక్కి వచ్చేశారు. ఇంక ఎలాగూ లేచే లాగ లేదని ఏడుస్తూ మొత్తుకుంటూ టిఫిన్లు చేసు కుని తిన్నారు. కాలేజీలకి వెళ్ళిపోయారు. భర్త పది గంటల దాకా పడుకునే ఉన్నాడు గాని ఏమీ పట్టించుకోలేదు. ఎవ్వరూ. చివరికి బాధ్యత గల భర్త కూడా డాక్టరుకి చూపించాలని అనుకోలేదు. అప్పుడే మాధురి ఒక నిర్ణయానికొచ్చింది. సాయంత్రంలోగా తమ తప్పు తెలుసుకుని క్షమా పణ చెప్పి డాక్టర్ని పిలిపించి తగిన పరిచర్యలు చెయ్యకపోతే ప్రకాష్‌తో తెగతెంపులు చేసుకోవా లనుకుంది.

మాధురి నాన్నగారికి అన్ని సంగతులు తెలి శాయి. పని మనిషిని మాన్పించి కూతుర్ని అత్త వారు పెడుతున్న బాధలు విన్నాడు. కలో గంజో కలిసి తాగుదాం వచ్చెయ్యమని కూతురికి ఎన్నో మార్లు చెప్పాడు. మాధురి వినలేదు. "వీళ్ళనం దర్నీ ఏడాది తిరిగేలోగా మంచివాళ్ళుగా మారు స్తాను. పెళ్ళి చేశారు. మళ్ళీ మీకు భారం కాదల చుకోలేదు" అని తిరస్కరించింది. ఇన్నాళ్ళూ సహించింది.

ఓ నిర్ణయానికి రాగానే మాధురి మనసుకి



మీ అబ్బాయి మా కిటికీ అద్దాలు పగ లగొట్టాడు ఫిర్యాదు చేసింది నళిని.

ఏమనుకోకు నళిని వాడొట్టి పిచ్చి వాడు కొడుకును సమర్థించింది సునీత.

పిచ్చివాడైతే మీ అద్దాలు ఎందుకు పగల గొట్టలేదు కోపంగా అడిగింది నళిని.

పూరట కలిగింది. జ్వరం తగ్గిపోయింది. హాయిగా నిద్రపోయింది. లంఖణం పరమౌషదం సూత్రం వల్లనే ఒళ్ళు తేలికైంది.

మాధురి అనుకున్న ఏదీ జరగలేదు. మాధురి అత్తగారు క్షమాపణ చెప్పలేదు. ప్రకాష్ డాక్టర్ని పిలిచి చూపించలేదు. దిక్కూ దివాణం లేనిది. జ్వరం తగ్గగానే ఆకలౌతుంది. మళ్ళీ మామూలు పనుల్లోపడిపోతుంది అని వూరుకున్నారు.

* * *

ఉదయం ఏడు గంటలైంది. మాధురి అత్తగారు మొదటలేచింది. కోడలు లేవలేదు. ఎక్కడివక్కడే ఉన్నాయి. గబగబా మాధురి కోసం ఆమె గదిలో చూసింది. ప్రకాష్ పడుకుని మొద్దులాగా నిద్రపో తున్నాడు. మాధురి మంచంమీద లేదు.

మొదటిసారి కొడుకు మీద కోపం వచ్చింది. గట్టిగా తట్టిలేపింది.

"ఒరే మొద్దూ! మీ ఆవిడేదిరా. పెళ్ళాం ఎక్క డుంది అని కూడా పట్టించుకోకపోతే ఎలాగరా. ఇల్లంతా వెతికాను. పాపం నిన్ననంతా జ్వరంతో పడుకుంది. దానికేమైనా అయితే ఇంకా ఏమ న్నావుందా."




ఓ విలేఖరి డాక్టర్‌ని ఆశ్చర్యంగా అడి గాడు.

మీరు చేసే ఆపరేషన్ థియేటర్‌లో కాక మార్చురీలో ఎందుకు చేస్తారు?

ఆపరేషన్ థియేటర్ నుండి మార్చురీకి డెడ్ బాడీని తీసుకురావడం కష్టం కనుక అసలు విషయం చెప్పాడు డాక్టర్.

"అబ్బా! అరవకమ్మా. ఏ బాత్‌రూంలోనో ఉండి ఉంటుంది. సరిగ్గా చూడు. దాని మొహం అదెక్కడికిపోతుంది" అని మళ్ళీ ముసుగు కప్పు కున్నాడు.

"అయ్యో! అన్నీ వెతక్కుండా నిన్నడుగుతా నట్రా. వేకువజామున అలారం మోగిన అలికి డైంది. అది గదిలోనుంచి బయటకి రావడం కూడా చూశాను. మేలుకుంది గదా అని మళ్ళీ హాయిగా నిద్రపోయాను మళ్ళీ లేచి చూసేసరికి ఎక్కడా లేదు.

ప్రకాష్ బద్ధకంగా లేచాడు. గదంతా కలయ జూశాడు. 'టేబుల్ మీద పేపర్ వెయిట్ కింద ఒక కాగితం రెపరెపలాడుతూ కనిపించింది.

అనుమానం వచ్చింది. తీసి గబగబా చది వాడు.

ప్రకాష్‌గారికి,

ఇలాగ సంభోదిస్తున్నందుకు ఆశ్చర్యపోకండి. మీరు నన్నెప్పుడూ అర్ధాంగిగా చూడలేదు. అయినా నా బేలతనం వల్ల నా ఇల్లు నా సంసా రం అని ఇంతకాలం ఎంతో ఓపికతో మీ ఇల్లు పట్టుకుని వేలాడాను. అది నా ఇల్లు కాదు. నన్నొక కట్టు బానిసగా రాచుకున్నారని అర్థ మైంది. జ్వరంతో బాధపడుతున్నా ఎవ్వరూ పట్టించుకోని మీ ఇంట్లో ఇంక ఎంతమాత్రం ఎడ్జస్టు కాలేను. మా పుట్టింటికి వెళ్ళిపోతు న్నాను.

నేను మీ ఇంటికి వచ్చింది ఏ గుర్తింపులేకుండా ఒక పనిమనిషి లాగా బ్రతకడానికి కాదు. ఎవరి సంగతి ఎలాగున్నా మీ నుంచి నేను ఆశించింది మీ ప్రేమనీ, అనురాగాన్నీని. అవి నాకు లభించక పోయినా తిట్లు, విదిలింపులూ దొరికాయి. అన్ని విషయాలలోనూ నాకు నిరాశే మిగిలింది. మీ వాళ్ళముందు నన్ను ప్రేమగా పలకరించడానికి భయపడ్డారు. అలాంటప్పుడు పెళ్ళెందుకు చేసుకున్నారు. మీలాంటి వారికి భార్య అనవస రం. పుట్టెడు జ్వరంతో ఉన్నా మీకు పట్టలేదు. శారీరకంగా తప్పితే మీరు నన్నెప్పుడూ భార్యగా చూడలేదు. దానికి భార్యే కానక్కరలేదు. ఏ ఆడ దైనా సరిపోతుంది. మామగారు యాత్రలకని వెళ్ళడం, ఇంట్లో లేకపోవడం మెరుగైంది. ఆయ నుంటే ఇల్లు విడిచి పెట్టలేకపోయేదాన్ని మిమ్మ ల్నుంచి పూర్తిగా విడిపోతున్న ఈ సమయంలో నాదొక సలహా. ఈమారు మీరు పెళ్ళంటూ చేసు కుంటే దయచేసి కట్నం తీసుకోండి. ఆ కట్న మైనా కనీసం భార్యని కూడా మనిషిలాగా చూసుకోవాలనే సత్యాన్ని నేర్పుతుంది.

దయచేసి మళ్ళీ నా కోసం రావద్దు. మనం విడిపోయే ఏర్పాట్లు చెయ్యండి. ఇనుము విరిగె నేని యినుమారు ముమ్మారు... మనసు విరిగె నేని... అనే వేమన పద్యం గుర్తుకు తెచ్చుకోండి.

సెలవు.

ఇట్లు
మాధురీదేవి